RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 147 ఆదివారం మార్చి 23 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# మట్టి మాఫియా....




# ఇష్టానుసారంగా తవ్వకాలు



## తోడేస్తున్నారు !

- వాల్టా చట్టానికి తూట్లు
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- అటువైపు ఎవరైనా వెళ్తే బెదిరింపులకు పాల్పడుతున్న మట్టి మాఫియా వ్యక్తులు
- కాసులు కురిపిస్తున్న మట్టి
- ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:సిద్దిపేట జిల్లాలో మట్టి మాఫియా ఇష్టానుసారంగా జెసిపిలతో మట్టి తవ్వకాలు, చేపట్టి ఒక ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మట్టిని తరలిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండానే మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. తొగుట మండలం బండారుపల్లి గ్రామంలో కొందరు వ్యక్తులు మట్టిని తవ్వి ట్రిప్పుల ద్వారా సిద్ధిపేట పట్టణానికి తరలిస్తున్నారు. మట్టిని అమ్ముకోవడంతో, మట్టి మాఫియాకు కాసుల వర్షం కురుస్తుంది. బండారుపల్లి గ్రామంలో గుట్టలను తరగతిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. పెద్ద మాసాన్ పల్లికి చెందిన ఓ వ్యక్తి, అన్ని తానై మట్టి మాఫియాను నడిపిస్తున్నట్లు, బండారు పల్లి గ్రామస్తులు తెలిపారు.





మట్టి తవ్వకాల వైపు ఎవరూ రారని, రెవిన్యూ అధికారులు మాకు తెలుసు, వాళ్లను మేము చూసుకుంటామని చెప్పడంమే, అధికారుల అండదండలు ఎంతగా ఉన్నాయో తెలుస్తోంది !. మట్టి తవ్వకాలవైపు ఎవరైనా వెళ్తే కొందరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.